నేడు కేసీఆర్ 'బిగ్ డిబేట్'
టీవీ9 లైవ్‌షోలో పాల్గొననున్న బీఆర్ఎస్ అధినేత

› 2




మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నిపుణ Guide to Excellence
పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ'లో..



మంగళవారం TUESDAY 23.4.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 299 ‖ వెల (Price) రూ.6.50 | హనుమత్ విజయోత్సవం


మంగళవారం, సూర్యోదయం: 5-55, సూర్యాస్తమయం: 6-34. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం తిథి: పౌర్ణమి తెల్లవారుజామున 5-18 వరకు. నక్షత్రం: చిత్త రాత్రి 10-32 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-39 నుంచి మర్నాడు ఉదయం 6-23 వరకు. రాహుకాలం: పగలు 3-23 నుంచి సాయంత్రం 4-58 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-27 నుంచి ఉదయం 9-17 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-51 వరకు. అమృతకాలం: పగలు 3-27 నుంచి సాయంత్రం 5-13 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline


## • బాంచెన్ కాల్మొక్త.. వడ్లు కొనుండ్రి సారూ..



జనగామ మార్కెట్లో పది రోజులుగా ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో అక్కడి హమాలీలు, దడువాయిలు, చాట, చీపురు కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం రైతుల నుంచి వడ్లు కొనాలని కోరుతూ సోమవారం వారంతా ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అనురాధ అనే కూలీ.. 'రైతుల దగ్గర వడ్లు కొనండి సారూ.. బాంచెన్ కాల్మొక్త' అని పోలీసుల కాళ్లు పట్టుకొని ప్రాధేయపడటం అందరినీ కలచివేసింది.

### ట్రాక్టర్ లోడుకు 35 కిలోల బాదుడు

- కూలీల ఖర్చుకు ఒక్కో బస్తాపై రూ.10
- చెక్ ఇస్తే నూటికి రూ.2 చొప్పున కమీషన్
- జనగామ జిల్లాలో మిల్లర్ల మాయాజాలం

› 10

వడ్లు ఎంతైనా పండించుకోండి
బోనస్ ఇచ్చి మరీ కొంట

## ఇప్పుడు కాదు.. వచ్చే సీజన్ నుంచి!

- సెప్టెంబర్ 17లోగా చక్కెర ఫ్యాక్టరీ తెరిపిస్తా
- ఆగస్టు15లోపు రుణమాఫీ, రైతుభరోసా
- ఈ సారి బాసర సరస్వతిపై ఒట్టేసి చెప్తున్నా
- మతాల మధ్య చిచ్చు పెడుతున్న ప్రధాని
- పార్లమెంట్ ఎన్నికలో మోదీకి బుద్ధి చెప్పండి
- నిజామాబాద్, ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్

నిజామాబాద్/ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): రైతులు ఎంతైనా వరి పండించుకోవచ్చని, రూ.500 బోనస్ అదనంగా ఇచ్చి వడ్లు కొనే బాధ్యత తమ ప్రభుత్వానిదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రస్తుత సీజన్ నుంచి కాకుండా వచ్చే పంట సీజన్‌నుంచి బోనస్ ఇచ్చి కొంటామని ఆయన పరోక్షంగా సంకేతాలిచ్చారు. ఆగస్టు 15లోపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా అందిస్తామని బాసర సరస్వతి అమ్మవారిపై ఒట్టేసి చెప్పారు. బోధన్‌లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని సెప్టెంబర్ 17లోపు తెరిపిస్తామని కూడా రేవంత్ ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం నిజామాబాద్, ఆదిలాబాద్‌లో జనజాతర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపిస్తే ఎన్డీయే ప్రభుత్వంలో కేంద్ర

› 8వ పేజీలో



## సూరత్‌లో దలాల్!

- ఎన్నిక ఏకగ్రీవమైందన్న ఎలక్షన్ కమిషన్
- బీజేపీ అభ్యర్థి ముకేశ్ ఎన్నికైనట్లు ప్రకటన
- బరిలో పది మంది.. చివర్లో 8 మంది విత్‌డ్రా
- కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ
- లోక్‌సభ సీటు ఏకగ్రీవం 12 ఏండ్లలో తొలిసారి
- ఇది మ్యాచ్ ఫిక్సింగ్ అంటూ విపక్షాల ధ్వజం
- ఇది గుజరాత్ మోడల్ కోడ్ : సోషల్ మీడియా

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): గుజరాత్‌లోని సూరత్ లోక్‌సభ బరిలో ఉన్న బీజేపీ అభ్యర్థి ముకేశ్ దలాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి సౌరభ్ పార్ధి సోమవారం అధికారిక ప్రకటన చేశారు. దలాల్ గెలుపును ఖరారు చేస్తూ సర్టిఫికెట్‌ను కూడా అందజేశారు. పోటీలో మరెవ్వరూ లేకపోవడంతోనే సర్టిఫికెట్‌ను జారీ చేసినట్టు వెల్లడించారు. 1952 నుంచి ఇప్పటివరకు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓ బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవంగా గెలువడం ఇదే తొలిసారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా గుజరాత్‌లోని 26 స్థానాలకు మూడో దఫాలో మే 7న పోలింగ్ జరుగనున్నది. ఇందులో సూరత్ కూడా ఉన్నది. అయితే, ఇప్పుడు ముకేశ్ దలాల్ ఎన్నిక ఏకగ్రీవం కావడంతో ఆ నియోజకవర్గంలో పోలింగ్ నిర్వహించాల్సిన అవసరం ఉండదు. బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, స్థానిక పార్టీలు, స్వతంత్రులతో కలిపి సూరత్ లోక్‌సభ బరిలో మొత్తం పది మంది నిలబడ్డారు. నామినేషన్ల విత్‌డ్రా చివరిరోజైన సోమవారం నాడు

› 7వ పేజీలో



### పోలీస్ అకాడమీలో 'రిటైర్డ్' రాజసం

- గెస్ట్ ఫ్యాకల్టీలుగా తిష్ఠ.. అన్నీ తామై పెత్తనం
- ప్రత్యేక వసతులు, ఇన్నోవా కార్లు, హోంగార్డులు
- జీతాలు, స్పెషల్ ఇంక్రిమెంట్లు
- 14 ఏండ్లుగా సర్వీస్ పొడిగింపు.. తాజాగా మళ్లీ!
- డీజీ స్థాయి అధికారిణికి ఖమ్మం మంత్రి అండ?

› 8

### ఇంటర్ ఫలితాలకు మంగళవారం అడ్డు?

ఓ అధికారి సెంటిమెంట్‌తో రిజల్ట్ రేపటికి వాయిదా

› 11

### 27 లేదా మే 1న 'దోస్త్' నోటిఫికేషన్

ఇంటర్ ఫలితాల నేపథ్యంలో షెడ్యూల్‌లో మార్పు


› 11

### సీయూఈటీ, నెట్ స్కోర్ల నార్మలైజేషన్‌కు స్వస్తి

- ఈ ఏడాది నుంచే అమలు
- స్పష్టం చేసిన యూజీసీ

› 12

# ఆగస్టు 15న రుణమాఫీ చేయకపోతే రాజీనామా చేస్తవా?



- సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు సవాల్
- 39 వేల కోట్లు ఏకకాలంలో రద్దయ్యేనా!
- డిసెంబర్ 9నే రుణమాఫీ ఎందుకు చేయలె?
- హామీల పేరుతో రైతుల గుండెలపై తన్నిండ్రు
- గ్యారెంటీలే కాంగ్రెస్‌కు భస్మాసుర హస్తం
- సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో మీడియాతో హరీశ్

> అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ఎందుకు ఓడించాలో ప్రజల వద్ద వంద కారణాలు ఉన్నాయి. రైతు రుణమాఫీపై మాట తప్పినందుకు, రైతు భరోసాపై మాట తప్పినందుకు, రూ.500 బోనస్‌పై మాట తప్పినందుకు, ఆసరా పెన్షన్లపై మాట తప్పినందుకు, మహిళలకు రూ.2,500 సాయం అందించనందుకు, కల్యాణలక్ష్మి ద్వారా తులం బంగారం ఇస్తామని మాట తప్పినందుకు, నిరుద్యోగ భృతిపై మాట తప్పినందుకు.. కాంగ్రెస్‌ను ఓడించాలి. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ఎందుకు చేయలేదు? – హరీశ్‌రావు

నర్సాపూర్/సంగారెడ్డి, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): 'పంద్రాగస్టులోపు రైతుల పంట రుణాలు మాఫీ చేస్తవా? రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా?' అని సీఎం రేవంత్‌కు మాజీమంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్లేపల్లిలో, మెదక్ జిల్లాలోని నర్సాపూర్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆగస్టు 15న రూ.39 వేల కోట్ల పంట రుణాలు ఏకకాలంలో మాఫీ చేయకపోతే రేవంత్ తన సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు రైతులందరికీ రైతుబంధు అందలేదని, ఇంకా రైతుబంధు

› 3వ పేజీలో

### రైతుబంధుకే పైసల్లేవ్ రుణమాఫీ చేస్తవా?



- రెఫరెండం మాట మళ్లీ వినిపిస్తలేదు
- రేవంత్‌రెడ్డి ఓ రాజకీయ వ్యభిచారి
- అప్పులపై చర్చకు ముఖ్యమంత్రి సిద్ధమా?
- సీఎం మాటలు ఫ్రస్ట్రేషన్‌కు నిదర్శనం
- రేవంత్‌పై పొన్నాల లక్ష్మయ్య ఫైర్
- ఈసీకి ఫిర్యాదు చేస్తామని వెల్లడి

› 2

### ఆగస్టు 15 దాక సీఎంగా ఉంటవో లేదో!



- రేవంత్‌రెడ్డి ఎప్పుడు ఏ రంగు మారుస్తడో
- ఒక్క హామీని నమ్మించేందుకు ఇన్ని ఒట్లా?
- అన్ని హామీలకు రేవంత్ ఇంకెన్ని ఒట్లేస్తరో!
- రేవంత్‌కు ఆగస్టు భయం పట్టుకున్నది
- టచ్‌చేస్తే షాక్ కొట్టేందుకు 'మగధీర' కాదు
- బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి ఎద్దేవా

› 3

## 4 నెలల్లోనే తెలంగాణ ఆగం

- పదేండ్ల తర్వాత మళ్లీ సాగు, తాగునీటి కష్టాలు
- కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే నట్టేట మునుగుడే!
- బీఆర్ఎస్ రోడ్‌షోలో నేతలు.. భారీగా హాజరైన జనం

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 22 : అబద్ధాల హామీలు, ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ విమర్శించారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్నా గ్యారెంటీల అమలులో విఫలమైన కాంగ్రెస్ పార్టీ అంటే ఏమిటో ప్రజలకు ఇప్పటికే అర్థమైందని అన్నారు. సోమవారం ఆయన బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డితో కలిసి కొండమల్లేపల్లి, పెద్దవూర, పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా బడుగుల మాట్లాడుతూ.. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతుబంధు, మహిళలకు రూ.2,500, ఆసరా పింఛన్లు

› 11వ పేజీలో





### మోదీపై ఈసీ మౌనం!

- ప్రధానమంత్రి విద్వేషపు వ్యాఖ్యలపై గప్‌చుప్
- స్పందించేందుకు ఎన్నికల సంఘం నిరాకరణ
- నాడు రాత్రికి రాత్రే చర్యలు.. నేడు ఏమైంది: విపక్షం

› 7



› 11

### కోమటిరెడ్డికే సీఎం అర్హతా?

- రేవంత్ వ్యాఖ్యలపై సీనియర్ల మండిపాటు
- భట్టి, ఉత్తమ్, జానారెడ్డి సంగతేంటని ప్రశ్న
- సీఎం మాటలతో రాష్ట్ర కాంగ్రెస్‌లో దుమారం

తనతోపాటు సీఎం పదవికి అర్హత ఉన్నది కేవలం కోమటిరెడ్డికేనంటూ రేవంత్‌రెడ్డి భువనగిరి సభలో చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి తెరలేపాయి. సీఎం మాటలపై కాంగ్రెస్ నాయకులు లోలోపల రగిలిపోతున్నారు. ఇది సీనియర్ నాయకులను చులకన చేయడమేనని వారు మండిపడుతున్నారు.


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN Vencobb No.1 Tastiest Chicken
సూచించిన నేటి గ్రుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

| 12 గ్రుడ్ల రిటైల్ ధర | ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో | డ్రెస్డ్ స్కిన్‌తో కిలో | రిటైల్ లైవ్ బర్డ్ కిలో | స్కిన్‌లెస్ కిలో |
|---|---|---|---|---|
| ₹ 50 | 118 | 203 | 140 | 231 |

Conditions Apply.
వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది





# మూడో టీఎంసీ వెనక!

- తెలిసొస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం.. ఇచ్చంపల్లి లాంటి కుట్రలకు అదే విరుగుడు
- మూడో టీఎంసీని వాడుకోవడానికి వీలుగా ముందుచూపుతో కేసీఆర్ సర్కార్ డిజైన్

తమిళనాడు కోసం తెలంగాణ పణం

**మూడో టీఎంసీ కథాకమామిషు..**

1966లో ఫిన్లాండ్ రాజధాని హెల్సింకీలో ప్రపంచ జల శిఖరాగ్ర సదస్సు జరిగింది. ఈ సదస్సు ఒక కీలక తీర్మానాన్ని ఆమోదించింది. దాని ప్రకారం ఆయా ప్రాంతాల్లో ప్రవహించే నదుల్లోని నీటిని మొట్టమొదట ప్రాజెక్టులు కట్టి ఎవరు వాడుకుంటారో వారికే ఆ నీటిపై హక్కు ఉంటుంది. దీనికి 'రైపేరియన్ రైట్స్' అని పేరు. హిస్టారికల్ ప్రొటెక్షన్ అని కూడా పిలుస్తారు. ఈ తీర్మానం ఆధారంగానే దేశంలోని అనేక రాష్ట్రాలు అక్రమంగానో, సక్రమంగానో ప్రాజెక్టులు కట్టి నదీజలాలపై తొలిహక్కును సాధించుకున్నాయి. నదుల అనుసంధానం పేరిట కేంద్రంలోని బీజేపీ సర్కారు గోదావరి నీటిని తరలించుకుపోయేందుకు ప్రయత్నిస్తున్నదని కేసీఆర్ ఎప్పుడో గుర్తించారు. అందుకే ఆగమేఘాలపై కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారు. కేంద్రం ఎప్పుడో ఒకసారి ఇచ్చంపల్లిని తెరపైకి తెస్తుందని గ్రహించే మూడో టీఎంసీని వాడుకోవడానికి ప్రణాళికలు రచించారు. ఇదంతా గోదావరి నీటిపై మన హక్కును మరింత స్థిరపరుచుకోవడమే. దీన్ని అడ్డుకోవడానికి బీజేపీ, ఈ అంశంపై అవగాహనేలేని కాంగ్రెస్ అడ్డగోలు ఆరోపణలు చేశాయి. ఫలితమేమైందో ఇప్పుడు చూస్తున్నాం. కేసీఆర్ పదవి నుంచి దిగడమే ఆలస్యం, కేంద్రం ఇచ్చంపల్లిని మళ్లీ తెరపైకి తెచ్చింది. తెలంగాణ ఆమోదించకున్నా తమిళనాడుకు నీళ్లు తీసుకుపోతామని ప్రకటించింది. కారణాలేవో తెలియదు గానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు దీనిపై నోరే మెదపడం లేదు.

› 2

### సాగర్ నీటి దోపిడీపై సర్కార్ దోబూచులాట!

- టీఎంసీలకొద్దీ నీటిని యథేచ్ఛగా మళ్లించుకుపోతున్న ఏపీ
- జలాల తరలింపుపై నోరెత్తని తెలంగాణ ప్రభుత్వం
- సోమవారం కేఆర్ఎంబీ మీటింగ్‌కూ రాష్ట్ర అధికారుల డుమ్మా

› 10

## రేవంత్‌రెడ్డికి పొంగులేటి చెక్!?

- ఖమ్మం టికెట్‌పై నెగ్గిన శ్రీనివాస్‌రెడ్డి పంతం
- వియ్యంకుడికి టికెట్ ఇప్పించడంలో సఫలం
- రఘురాంరెడ్డి కోసం ఢిల్లీలో చక్రంతిప్పిన మంత్రి
- అడ్డుకొనేందుకు సీఎం, డిప్యూటీ విఫలయత్నం
- రేవంత్ భవిష్యత్తుకు ఇదో హెచ్చరిక: నిపుణులు

హైదరాబాద్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): ఒక్క ఖమ్మం ఎంపీ టికెట్ కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ప్రకంపనలకు తెరతీసింది. ఖమ్మం టికెట్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వియ్యంకుడు రామసహాయం రఘురాంరెడ్డికి అధిష్ఠానం ఖరారు చేయడం పీసీసీలో చిచ్చు రేపింది. ఈ ఒక్క సీటుతో మంత్రి పొంగులేటి... సీఎం రేవంత్‌రెడ్డికి చెక్ పెట్టారని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ సీటు విషయంలో మొదటి నుంచి ఎంతో పట్టుదలతో ఉన్న పొంగులేటి చివరికి తన పంతం నెగ్గించుకున్నారు. పొంగులేటి కుటుంబసభ్యులకు టికెట్ రాకుండా అడ్డుకోవడానికి

› 11వ పేజీలో



› 3

## ఇచ్చంపల్లిని అడ్డుకుంటం

- 'దేవాదుల'ను కాపాడుకుంటం
- కావాలనే మామునూరు విమానాశ్రయం మూసివేత
- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని సాధిస్తాం
- తెలంగాణ ప్రయోజనాలను కాపాడేది బీఆర్ఎస్ ఎంపీలే
- గులాబీ పార్టీలోనే ఉద్యమకారులకు గుర్తింపు
- నాలాంటి వాళ్లెందరో ఉదాహరణ

'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్